మహిళాభ్యుదయమే ప్రభుత్వ ధ్యేయం




మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, హాజరైన మహిళలు

● ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళాభ్యుదయమే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపి, వారిని లక్షాధికారులను చేసిన సీఎం జగనన్నను మహిళలంతా సోదరుడుగా భావించి ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో మంగళవారం వైఎస్సార్ ఆసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సరస్వతి ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ అధికార తాపత్రయంతోనే లోకేష్ యువగళం పేరుతో యాత్ర చేస్తున్నారని రాష్ట్రాభివృద్ధి పాటుపడాలన్న ఉద్దేశమేమీ లేదని విమర్శించారు. కనీసం తెలుగు భాష కూడా సరిగా మాట్లాడలేని లోకేష్‌కు అనర్గళంగా మాట్లాడే సీఎం వైఎస్ జగన్‌ని విమర్శించే స్థాయి లేదన్నారు. అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన చంద్రబాబు, లోకేష్‌ను ప్రజలు ఇంకా ఎందుకు నమ్ముతారని, వచ్చే ఎన్నికల్లో రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

మహిళా రంగానికి పెద్దపీట : ఎమ్మెల్సీ మంగమ్మ

మహిళా రంగానికి సీఎం వైఎస్ జగనన్న పెద్దపీట వేసి, వారిని సమాజంలో చైతన్యవంతులను చేయడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ మంగమ్మ తెలిపారు. గత ఎన్నికలకు ముందు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం మహిళలను అనేక విధాలుగా మోసం చేసిందని విమర్శించారు. రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు పసుపు కుంకుమ పేరుతో నామమాత్రంగా డబ్బిచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మంజూరైన రూ.8,40,87,023 మెగా చెక్కును మహిళలకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీపీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సింగిల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, కాణిపాకం ఆలయ ట్రస్టు డైరెక్టర్ మారుతీస్వామి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, కోఆప్షన్ మెంబర్ సలీం, ఏపీఎం దేవానంద్ ఫిలిప్షన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మహిళా పక్షపాతి




సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి తదితరులు, పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

● ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర(అగళి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ముఖ్యమంత్రి మహిళల పక్షపాతి అని తెలిపారు. అగళిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత సంబరాలు జరిగాయి. తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో 626 డ్వాక్రా సంఘాల్లోని 5,998 మంది సభ్యులకు మూడో విడత వైఎస్సార్ ఆసరా కింద రూ.3.74 కోట్ల రుణమాఫీ అయింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డ్వాక్రా సంఘాల సభ్యులకు మాఫీ అయిన రూ.3.74 కోట్ల మెగా చెక్‌ను అందించారు.

చంద్రబాబును నమ్మొద్దు

ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మూడు విడతల్లో డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. అక్కా చెల్లెమ్మలకు పాదయాత్రలో ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళలను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మాట తప్పిన మోసగాడు చంద్రబాబు అని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని రంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత లభిస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే ఇది సాధ్యమైందన్నారు. మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా వచ్చే ఆర్థిక సాయాన్ని మహిళల ఖాతాల్లోకే జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. చంద్రబాబు చెప్పే మాయమాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, మండల కన్వీనర్ మహేంద్ర, డైరెక్టర్ చంద్రప్ప, ఎంపీపీ రేణుక, వైస్ ఎంపీపీ గాయిత్రి, జేసీఎస్ కన్వీనర్ శివన్న, ఎంపీడీఓ నరేంద్రకుమార్, ఏరియాకోఆర్డినేటర్ ప్రసాద్, ఏపీఎం సురేష్, లీగల్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్, స్థానిక నాయకులు నటరాజు, హేమంత్‌రాజు, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



మహిళలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

● ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

లేపాక్షి: గ్రామీణా ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం లేపాక్షిలోని ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాల్ జరిగిన వైఎస్సార్ ఆసరా 3వ విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ సుస్థిరమైన ఆదాయం, జీవనోపాధి అవకాశాలకు మెరుగుపర్చుకునేలా ఆసరా డబ్బును ఉపయోగించుకోవాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలకు రుణాలు మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం రుణమాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారని విమర్శించారు. దీంతో ఏ గ్రేడ్‌లో ఉన్న సంఘాలు డీ గ్రేడ్‌లోకి వచ్చాయని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు డీ గ్రేడ్‌లో ఉన్న సంఘాలు ఏ గ్రేడ్‌కు వచ్చాయని వెల్లడించారు. మహిళలు దీనిని దృష్టిలో ఉంచుకుని ఏ ప్రభుత్వం మేలు చేసిందో అలాంటి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఎంపీడీఓ నరసింహనాయుడు మాట్లాడుతూ మహిళాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, స్త్రీనిధి, ఉన్నతి లాంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఏరియా కోఆర్డినేటర్ రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా కింద ఇప్పటి వరకు 660 సంఘాలకుగాను 6,619 సభ్యులకు రూ. 12.32 కోట్లను పంపిణీ చేసిందన్నారు. మొదటి విడత కింద మండలానికి రూ. 4.10 కోట్లు, రెండో విడతలో రూ. 4.11 కోట్లు, మూడవ విడతలో 4.11 కోట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీలు అంజనరెడ్డి, నీలావతి, కోఆప్షన్ సభ్యులు బషీర్, కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, కంచిసముద్రం ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఏపీఎం జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు

అభివృద్ధిపై మాట్లాడే అర్హత మీకెక్కడిది?



మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోరంట్ల: గోరంట్ల మండలాభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే పార్థసారథితో పాటు ఆ పార్టీ నేతలకు లేదని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో నాయకులు విలేకరులతో మాట్లాడారు. లక్ష్మీనరసప్ప మాట్లాడుతూ గోరంట్ల నడి బోడ్డున ఉన్న చిత్రవతి నదిపై రూ.5 కోట్లతో వంతెన నిర్మాణానికి తమ ప్రభుత్వ హయంలో నిధులు మంజూరు చేయించామని, పెనుకొండ ఎమ్మెల్యే శంకుస్థాపన మాత్రమే చేశారని నిమ్మల చెప్పడం హాస్యాస్పదమన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్యే పార్థసారథి, ఎంపీ నిమ్మల కిష్టప్ప వంతెన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌తో కమీషన్ల కోసం పోటీ పడి మూడేళ్లు నిర్మాణ పనులు ఆపేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు పూర్తి చేయించి మంత్రి హోదాలో శంకరనారాయణ ప్రారంభించారన్నారు. అలాగే గంగంపల్లి నుంచి పాలసముద్రం హైవే వరకు రూ.15 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేసింది వైఎస్సార్‌సీపీ హయంలో కాదా అని ప్రశ్నించారు. అలాగే రూ. 238 కోట్లతో సోమగట్ట నుండి గోరంట్ల వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు టీడీపీ నేతలకు కనబడలేదా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో గోరంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూర్‌మహమ్మద్, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

అమరాపురం: వాల్మీకులు, బోయల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని ఎంపీపీ ఈరన్న పేర్కొన్నారు. వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితా చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపడంతో మంగళవారం స్థానిక విశ్రాంతి భవనం ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బోయ, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

వైభవంగా గాదిరి పాలనాయక ఉత్సవం



భక్తుల మధ్య సాగుతున్న దేవతల ఊరేగింపు

పావగడ: తాలూకాలోని కరియమ్మనపాళ్య గ్రామంలో వెలసిన గాదిరి పాలనాయక, మారికాంబదేవి, జాజూరు పాల నాయక, కరియమ్మ దేవి జలధి ఉత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. స్వామివార్లను ఆలయం నుంచి పూజారి బోరమ్మ భూమి వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలించి పూజలు చేశారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

రొళ్ల: మండల పరిధిలోని రొళ్లగొల్లహట్టి తండాలో మంగళవారం మారెమ్మదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.



అలంకరణలో మారెమ్మ

బీకే.. నీచ రాజకీయాలు మానుకో



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పరిగి: రాజకీయాల్లో విలువలు, విశ్వతనీయతతో పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణపై మాజీ టీడీపీ ఎమ్మెల్యే పార్థసారథి చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని, ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి గతంలో పెనుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై పరిగి బీరప్ప ఆలయంలో చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే ఎమ్మెల్యే శంకరనారాయణ విసిరిన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. టీడీపీ మహిళా నాయకురాలు సవిత కేవలం రాజకీయ లబ్ధికోసమే ఎమ్మెల్యే శంకరనారాయణపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ సవిత ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, కాణిపాకం ఆలయ ట్రస్టు డైరెక్టర్ మారుతీస్వామి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, సింగిల్ విండో డైరెక్టర్ అశ్వర్థప్ప, ఎంపీటీసీలు చంద్రారెడ్డి, రామాంజి, మారుతీరెడ్డి, చిక్కన్న, కోఆప్షన్ సభ్యుడు సలీం, లీగల్ అడ్వయిజర్ వన్నేరువప్ప, సర్పంచ్‌లు మంజునాథ్‌రెడ్డి, శివశంకర్, నాయకులు సురేష్‌రెడ్డి, సింగారెడ్డి, వైస్ సర్పంచ్ విష్ణు, నాయకులు కిరణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి

గోరంట్ల: గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవని పెనుకొండ డివిజన్ ఇన్‌చార్జి డీఎల్‌డీఓ శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మవారిపల్లి సచివాలయాన్ని ఎంపీడీఓ రఘునాథగుప్తతో కలసి ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

క్లుప్తంగా

ఘనంగా నారాయణాచార్యుల జయంతి

పెనుకొండ: ప్రముఖ కవి పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతిని పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నారాయణాచార్యుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవి గురూజీ. జంపు శ్రీనివాసులు, జిబిలి చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

పెనుకొండ: అంటరాని తనాన్ని నిర్మూలిద్దాం.. ఇది ఒక సామాజిక బాధ్యత అని సబ్‌కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. షెడ్యుల్డ్ కులం, షెడ్యూల్ తెగల చట్టం సక్రమంగా అమలు చేయాలన్నారు. సమావేశంలో డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా శంకరయ్య

హిందూపురం టౌన్: పెనుకొండ సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పట్టణానికి చెందిన శంకరయ్య నియమితులయ్యారు. మంగళవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్తీక్ ఆయనకు నియామక ఉత్తర్వులను అందజేశారు.

విస్తరణ పనులు ఆగవు

హిందూపురం: పట్టణంలో జరుగుతున్న రైల్వే రోడ్డు విస్తరణ పనులు ఆగవని అధికారులు కూడా అలసత్వం వహించకుండా మరింత చిత్తశుద్ధితో పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. బదిలీపై వెళ్తూ చివరిరోజు మంగళవారం చేపడుతున్న అభివృద్ధి పనితీరుపై విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. అలాగే కొత్తమార్కెట్‌లో టీపీఓతో పాటు కలసి పర్యటించి కాయగూరల వ్యాపారులు, అసోసియేషన్ నాయకులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



ఆర్వోప్లాంట్లు ద్వారా నీటిని పట్టుకుంటున్న దృశ్యం

హిందూపురం: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పరిష్కరించారు. గత 15 రోజులుగా ఆర్వో ప్లాంట్లులో వాటర్ ట్రీట్‌మెంట్ రీఫిలింగ్‌లు పనిచేయకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఇక్బాల్ స్పందించి మరమ్మత్తులతో పాటు రీఫిలింగ్ మార్పించడంతో మంగళవారం ఆసుపత్రిలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. దీంతో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు, రోగులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.25,900 రికవరీకి ఆదేశం



తనిఖీలో వెల్లడైన అంశాలను వివరిస్తున్న డీఆర్పీ

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఎంపీడీఓ రామారావు అధ్యక్షతన సామాజిక తనిఖీలో భాగంగా బహిరంగ సభ నిర్వహించారు. డ్వామా పీడీ రామాంజినేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2021–22కు సంబంధించి మొత్తం 965 పనులకు గాను రూ.7.19 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే సామాజిక తనఖీ బృందం సభ్యులు రూ.25,900 నిధుల దుర్వినియోగం అయినట్లు గుర్తించి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు.

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం



కమిషనర్ వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం: మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రముఖులు కొనియాడారు. మున్సిపల్ కమిషనర్‌ను సర్వాపురం మున్సిపాలిటీకి బదిలీ అయిన సందర్భంగా మంగళవారం స్థానిక ఈడిగ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నోటీస్ బోర్డ్

సామాజిక తనిఖీపై నేడు బహిరంగ సభ

గుడిబండ: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీపై బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు, ఏపీఓ భార్గవి తెలిపారు.

పశువుల సంత వేలం

గుడిబండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం పశువుల సంత మార్కెట్‌ను వేలం వేయనున్నట్లు ఈఓఆర్డీ నాగరాజునాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదన్నారు.

అదనపు గదుల ప్రారంభం

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం అదనపు గదులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ హాజరుకానున్నట్లు డాక్టర్ నాగరాజునాయక్ తెలిపారు.

వారపు సంత వేలం

అమరాపురం: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు వారపు సంత, దినసరి మార్కెట్, బస్టాండు, జంతువధశాలల వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి ఈరన్న తెలిపారు.

ఆసరా ఉత్సవాలు

రొద్దం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల ఆసరా మూడో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారని పేర్కొన్నారు.

వలంటీర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

అమరాపురం: మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి బుధవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సర్కిల్‌లో క్షీరాభిషేకం చేయనున్నట్లు వాల్మీకి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, నాయకులు సత్యనారాయణరెడ్డి, తిమ్మప్ప, సురంగల శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

31న ఇంటర్వ్యూలు

చిలమత్తూరు: మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 31న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రామ్‌కుమార్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మడకశిర: మడకశిర మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31న మధ్యాహ్నం 3 గంటలకు మున్సిపల్ ఆఫీస్‌లోని సమావేశ మందిరంలో జరుగుతుందని కమిషనర్ ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

వారపు సంత వేలం

గోరంట్ల: మండల కేంద్రంలో వారపు కురగాయల సంతకు శిస్తు వసులు చేయడానికి ఈనెల 31న వేలం పాట నిర్వహిస్తున్నాట్లు పంచాయతీ కార్యదర్శి సతీష్, సర్పంచ్ సరోజబాయి పేర్కొన్నారు. అలాగే పట్టణములోని జేఆర్‌వై రూములకు, స్టాండ్ ఫీజు వసూలుకు కూడా 31న గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కు పంపిణీ

మడకశిర: నియోజకవర్గంలో జరిగే మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలను మహిళా సంఘాల సభ్యులు విజయవంతం చేయాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కోఆర్డినేటర్ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. మడకశిరఅర్బన్, మడకశిర రూరల్ సంబంధించి 31న మడకశిరలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

1న ఆసరా కార్యక్రమం

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణంలో ఏప్రిల్ 1న ఆసరా మూడో విడత మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరై మహిళ సంఘాల సభ్యులకు మెగా చెక్కును పంపిణీ చేస్తారన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంటర్ పరీక్షకు 60 మంది గైర్హాజరు

మడకశిర: నియోజకవర్గంలో 6 కేంద్రాల్లో మంగళవారం ఫస్ట్ ఇయర్ ఇంటర్ పరీక్ష సజావుగా జరిగింది. మొత్తం 1,741 మంది విద్యార్థులకుగాను 1,681 మంది విద్యార్థులు హాజరయ్యారు. 60 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

తూకాల్లో తేడా రాకూడదు

రొళ్ల: వాణిజ్య సముదాయాలు, చౌకధాన్యపు డిపోల్లో తూకాల్లో తేడా లేకుండా వినియోగదారులకు సరుకులు పంపిణీ చేయాలని హిందూపురం తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని వివిధ దుకాణాలను సందర్శించి స్కేళ్లను పరిశీలించారు.

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా ఆదర్శ్‌కుమార్

హిందూపురం టౌన్: బీజేపీ హిందూపురం అసెంబ్లీ కన్వీనర్‌గా ఆదర్శ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదర్శ్ కుమార్ తెలిపారు. అలాగే అసెంబ్లీ కోకన్వీనర్‌గా టీ.బాబును నియమించారు.

సజావుగా వేలం

సోమందేపల్లి: మండల కేంద్రంలో మంగళవారం వారపు సంతకు వేలం పాట నిర్వహించారు. సచివాలయం వద్ద ఈఓఆర్డీ నాగరాజురావు సమక్షంలో జరిగిన వేలం పాటను రూ.25.10 లక్షలకు కొత్తపల్లి శ్రీరాములు అనే వ్యక్తి దక్కించుకున్నారు.

ఉపాధి పనుల తనిఖీ

రొద్దం: మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పీడీ రామాంజినేయులు మంగళవారం పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ కూలీల సంఖ్యలో మండలం చాలా వెనకబడి ఉందని, కూలీలందరూ హాజరయ్యేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

వేలం వాయిదా

పెనుకొండ: పట్టణంలో మంగళవారం జరిగిన దిన కూరగాయల మార్కెట్, వారపు సంత, చికెన్, మటన్, చేపల మార్కెట్‌ల గుత్త హక్కుల కోసం జరగాల్సిన బహిరంగ వేలాలలను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు నగర పంచాయతీ కమీషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు. శుక్రవారం వేలం నిర్వహిస్తామన్నారు.

బంగారు నగల అపహరణ

గోరంట్ల: మండల పరిధిలోని గుంతపల్లిలో సోమవారం రాత్రి పడిగి హనుమంతరెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. శుభకార్యం నిమిత్తం ఇంటికి తాళం వేసి పొరుగు ఊరికి వెళ్లామని, ఇంటి తాళం పగలగొట్టి దొంగలు రూ.లక్ష విలువ చేసే బంగారు నగలు ఎత్తుకెళ్లారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇసుక రీచ్ రద్దు చేయాలని నిరసన

పరిగి: స్థానిక ఇసుక రీచ్ అనుమతులు రద్దు చేయాలంటూ మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. తొలుత ఇసుక రీచ్ స్థలంలో పని చేస్తున్న ఇటాచీ యంత్రాన్ని వెనక్కి తరలించాలని డిమాండ్ చేయడంతో సీఐలు కరుణాకర్, కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వెనక్కి పిలిపించారు. అనంతరం హిందూపురం – మడకశిర ప్రధాన రహదారిలో రోడ్డుపై నిరసన చేపట్టారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీపీ రమణ, ఎంపీపీ సవిత ప్రభాకర్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనాపురం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.